క్లుప్తంగా

సత్యసాయి నిర్విరామ నామ సంకీర్తన



గోపాలపురంలో సత్యసాయి మందిరం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వెంకటేశ్వర్లు

గోపాలపురం: శ్రీసత్యసాయి సేవా సంస్థలు చేపట్టిన 108 గంటల సత్యసాయి నామ సంకీర్తన కార్యక్రమం గురువారం గోపాలపురం సత్యసాయి మందిరం వద్ద నిర్వహించారు. తొలుత జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షుడు బలుసు వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలోని ఆరు సబ్ జోన్ల పరిధిలోని 12 సత్యసాయి మందిరాల్లో 108 గంటల నామ సంకీర్తన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యదర్శి గంటా హనుమంతరావు, ఎస్‌వీ సాయిరాం, జి.రాధాకృష్ణ, కర్లపూడి చిన్నబ్బాయి, జలావతి, అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గోపాలపురం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో చలో విజయవాడ వాల్ పోస్టర్‌ను గురువారం ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి, ఎన్జీఓ అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ నెల 21, 22 తేదీలలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే 21వ రాష్ట్ర ఎన్జీఓ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. గోపాలపురం, తాళ్లపూడి, దేవరపల్లి మండలాల ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు. యూనియన్ నాయకులు జి.రాజ్‌మనోహర్, అనిల్‌కుమార్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భీమోలులో 'పొలంబడి'



సాగు విధానాలపై రైతులకు వివరిస్తున్న ఏఓ రాజారావు

గోపాలపురం: పొలంబడి ద్వారా రైతులకు అవసరమైన సాగు ప్రణాళికలు తెలియజేస్తున్నామని మండల వ్యవసాయ శాఖాధికారి బి.రాజారావు అన్నారు. గురువారం భీమోలులో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రాజారావు మాట్లాడుతూ వరి సాగులో వచ్చే తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. మేలైన యాజమాన్య పద్ధతులతో సాగులో లాభాలు పొందవచ్చన్నారు. రైతులు బండారు జగన్‌మోహన్‌రావు, వింటి రామకృష్ణ, కాకులపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధితులకు 'మానవత' సాయం



బాధితులకు సాయం అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

గోపాలపురం: భీమోలులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ముప్పిడి బుజ్జమ్మకు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. బాధిత కుటుంబానికి గురువారం మండల మానవత సభ్యులు బియ్యం, నిత్యావసర సరకులు, నగదు అందజేశారు. సంస్థ మండల అధ్యక్షుడు ముప్పన కృపా వరప్రసాద్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నెల్లి చంద్రశేఖర్, ముద్దన మురళీ, ఎం.అనుదీప్‌రెడ్డి, సత్యకృష్ణారెడ్డి, జయంత్‌రెడ్డి, కె.కీర్తికుమార్, దోనాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండల మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తాడిపూడికి చెందిన జుత్తుగ చిలకమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం రూ.5 వేల సాయం అందించారు. మానవత మండల అధ్యక్షుడు సాయన సుబ్బారావు, ప్రతినిధులు టి.దోశయ్య, ఎ.హనుమంతరావు, ఎం.రామచంద్రరావు, నాగభూషణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిడదవోలు రూరల్: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ విషయాన్ని గురువారం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు తెలిపారు. తిమ్మరాజుపాలెం వ్యవసాయ కనెక్షన్‌లకు త్రీఫేజ్, రావిమెట్ల, శంకరాపురం గ్రామాలకు, పట్టణంలోని విద్యానగర్, బాలాజీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కొవ్వూరు: రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సంస్కృత కళాశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన హీలియోస్ ఆసుపత్రి వైద్యులు పెన్షనర్లకు వివిధ రకాల పరీక్షలు చేశారు. డాక్టర్ రఘు కవికొండల పరీక్షించి మందులు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మడిచర్ల రామచంద్రరావు, కార్యదర్శి సీహెచ్ సుబ్రహ్మణ్యం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

కొవ్వూరు: పంచాయతీ వార్డు సభ్యుల ఉప ఎన్నికలతో గ్రామాల్లో సందడి నెలకొంది. నామినేషన్లు వేసేందుకు గురువారం ఆఖరి రోజు కావడంతో ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద పండగ వాతావరణం కనిపించింది. డివిజన్ పరిధిలో పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసింది. ఆయా గ్రామాల్లో మొదటి రోజు రెండు, రెండో రోజు రెండు చొప్పున నామినేషన్ దాఖలయ్యాయి. చివరి రోజు ఏకంగా 18 నామినేషన్ పడ్డాయి. ఆరు మండలాల పరిధిలో తొమ్మిది వార్డులకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో ఎనిమిదో వార్డుకు నాలుగు నామిషనేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడ పోలుమాటి గన్నెమ్మ నామినేషన్ దాఖలు చేశారు. వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, సర్పంచ్ గోశాల నాగార్జున, ఉప సర్పంచ్ ఉప్పులూరి వెంకట ఫణికృష్ణారావు, చౌటుపల్లి సాంబశివరావు(శివ) తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: స్థానిక పంచాయతీలో 12, 16 వార్డు సభ్యుల ఉప ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమశేఖర్ తెలిపారు. రెండు వార్డులకు గానూ తొమ్మిది నామినేషన్ల దాఖలైనట్లు చెప్పారు. 11న నామినేషన్ల పరిశీలన, 12, 13న తిరస్కరణ,



గోపాలపురం 12వ వార్డుకు నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి షేక్ నసీం

14వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ, అదేరోజు అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. 19వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఒంటి గంట వరకూ పెద్దగూడెం ఎంపీయూపీ పాఠశాలలో పోలింగ్, 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆర్‌ఓ సోమశేఖర్ తెలిపారు.

రెండు నామినేషన్లు

పెరవలి: అజ్జరం గ్రామ పంచాయతీలో రెండో వార్డుకు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపీడీఓ దామోదరరావు తెలిపారు. వీటిని పరిశీలించిన తరువాత పోటీలో ఎవరు అభ్యర్థులుగా ఉంటారో తెలుస్తుందన్నారు.

ఆ వార్డులకు ఒక్కొక్కటే..

నిడదవోలు రూరల్: పురుషోత్తపల్లి 7, 9 వార్డులకు, కాటకోటేశ్వరం ఒకటో వార్డుకు ఉప ఎన్నికలకు సంబంధించి ఆఖరి రోజు ఐదు నామినేషన్లు దాఖ



ఐ.పంగిడిలో ఎనిమిదో వార్డుకు నామినేషన్ దాఖలు చేస్తున్న పోలుమాటి గన్నెమ్మ

లైనట్లు ఎంపీడీఓ పి.శామ్యూల్ తెలిపారు. పురుషోత్తపల్లిలో ఏడో వార్డుకు ఎల్లే రామకృష్ణ, జి.గోపి, వారా న్యూటన్‌బాబులు నామినేషన్లు దాఖలు చేయడంతో ఈ వార్డుకు ఎన్నిక జరిగే అవకాశాలు ఉన్నాయి. 9వ వార్డు సభ్యురాలిగా రావిపల్లి త్రివేణి, కాటకోటేశ్వరం ఒకటో వార్డు సభ్యురాలిగా కొత్తలంక శకుంతల మాత్రమే నామినేషన్లు వేశారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

ఉండ్రాజవరం: మండలంలోని దమ్మెన్ను, కె.సావరం గ్రామాల్లో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల పదవులకు ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు తెలిపారు. దమ్మెన్ను దొమ్మిదో వార్డుకు 5, కె.సావరం 11 వార్డుకు ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు.

ద్వారకాతిరుమల: స్థానిక 8వ వార్డు, గుణ్ణంపల్లి 6వ వార్డులకు నామినేషన్లు స్వీకరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- ముక్కామలలో గడప గడపకూ..



ముక్కామలలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

పెరవలి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. గురువారం ముక్కామలలో మూడో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలు, వర్గాలకు అతీతంగా అందరికీ పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం జగన్ సారథ్యంలో ప్రజారంజక పాలన సాగుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాలు సక్రమంగా అందుతున్నాయా.. లేదా అని ఆరా తీశారు. సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలన అంతా దోచుకో–దాచుకో అన్నట్లు సాగిందన్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పథకాలు చేరుతున్నాయన్నారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, సర్పంచ్ కేతా త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వేండ్ర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రేలంగి ఏసు, పార్టీ గ్రామ అధ్యక్షుడు అరిగెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై దృష్టిపెట్టండి



దేవరపల్లిలో రైతులకు ఉచితంగా విత్తనాల కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: సేంద్రియ సాగుపై రైతులు దృష్టిపెట్టాలని, ఈ ఉత్పత్తులకు మార్కెట్‌లో డిమాండ్ ఉందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. పీఎం ఏజేఏవై పథకంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళా రైతులకు ఉచితంగా విత్తన కిట్లను గురువారం దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు, ఇతర పరికరాలు అందజేస్తుందన్నారు. దేవరపల్లి మండలంలో 69, గోపాలపురం మండలంలో 18, నల్లజర్ల మండలంలో 45 మంది రైతులకు కిట్లు మంజూరైనట్టు చెప్పారు. 132 ఎకరాలకు సరిపడా విత్తన కిట్లను ఆయన అందజేశారు. ఒక్కో కిట్ ఎకరాకు సరిపోతుందన్నారు. ఖరీఫ్‌లో 132 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు, ఇతర పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఇతర పరికరాలను ఉచితంగా అందజేస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రతి కిట్‌లో పది రకాల విత్తనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీరకుమారి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, ప్రకృతి వ్యవసాయాధికారి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దుగ్గిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం పరిరక్షణే లక్ష్యం



ఉండ్రాజవరంలో యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించిన మండల సంఘ నాయకులు



నల్లజర్లలో యూటీఎఫ్ పతాకాన్ని ఎగుర వేసిన నాయకులు

ఉండ్రాజవరం: ఉపాధ్యాయుల హక్కులు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ యూటీఎఫ్ లక్ష్యమని మండల సంఘ అధ్యక్షుడు కె.వెంకటరత్నం అన్నారు. ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా సహ అధ్యక్షుడు ఐ.రాంబాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బి.రామారావు, గౌరవ అధ్యక్షుడు ఎస్.లక్ష్మీనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.తాతారెడ్డి, ఎం.వెంకటలక్ష్మి, కె.మాణిక్యాలరావు, జి.అజూబా, పద్మజారాణి, మీరా సాహెబ్ పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక అశోక్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ యూటీఎఫ్ ద్వారా ఇప్పటి వరకూ ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసి విజయాలు సాధించామన్నారు. నాయకులు టి.నారాయణరావు, ఎస్‌కే కరీం, జి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: స్థానిక జెడ్పీ హైస్కూల్ వద్ద యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మనోహరకుమార్ మాట్లాడుతూ యూటీఎఫ్ పోరాట స్ఫూర్తిని వివరించారు. సంఘ మండల శాఖ అధ్యక్షులు పక్రుద్దీన్ ఆలీ అహమ్మద్, గౌరవ అధ్యక్షుడు వెంకట అప్పారావు, మహిళా అధ్యక్షులు కృష్ణవేణి, ఆర్.నిర్మల, ఎం.గంగరాజు, శ్రీహరి, ప్రభుదాస్ పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

నిడదవోలు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విద్యానగర్‌లో రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల ముకుందరావు, క్లబ్ కార్యదర్శి గుంటుపల్లి వెంకట నాగ శివకుమార్, కోశాధికారి కాళ్ల రాంబాబు, కేదారిశెట్టి రవికుమార్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

గోపాలపురం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని గోపాలపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆసుపత్రి ఆవరణలో వైద్యులు, సిబ్బందితో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, కమిటీ సభ్యులు పెనుగొండ బాలాజీ, పోతిరెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యాచకుడిపై సెక్యూరిటీ అధికారి దాడి

ద్వారకాతిరుమల: స్థానికంగా శ్రీవారి కొండపై ఓ దివ్యాంగ వృద్ధ యాచకుడిపై దేవస్థానం సెక్యూరిటీ అధికారి గురువారం లాఠీతో దాడి చేశారు. బాధితుడు, స్థానికుల కథనం ప్రకారం.. ఎం.నాగులపల్లికి చెందిన మహాలక్ష్ముడు కొంత కాలంగా ద్వారకాతిరుమల దేవస్థానం పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఈనెల 5న కొండపై జంట గోపురాల ప్రాంతంలో భిక్షాటన చేస్తున్న మహాలక్ష్ముడిపై అక్కడి సెక్యూరిటీ దాడి చేసి, ఇంకోసారి ఇక్కడ అడుక్కుంటే ఊరుకోమని హెచ్చరించారు. దీంతో యాచకుడు గురువారం స్థానిక కేశఖండనశాల ప్రాంతంలో యాచిస్తున్నాడు. ఇంతలో అక్కడి కొచ్చిన దేవస్థానం సెక్యూరిటీ అధికారి ఇక్కడ ఎందుకు అడుక్కుంటున్నావంటూ యాచకుడిపై దాడి చేశాడు. తన చేతిలో ఉన్న లాఠీతో విచక్షణా రహితంగా, ఇష్టానుసారంగా కొట్టాడు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ద్వారకాతిరుమల పోలీసులు విచారణ చేస్తున్నారు.

పారిశుధ్యానికి పెద్దపీట వేయాలి



తాళ్లపూడిలో మాట్లాడుతున్న ఎంపీపీ పోశిరాజు

తాళ్లపూడి: ప్రస్తుత సీజన్‌లో గ్రామాల్లో పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు జొన్నకూటి పోసిరాజు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్జాన్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎంపీపీ పోశిరాజు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎంపీడీఓ వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ అహ్మద్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సమావేశం

చాగల్లు: కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు మార్టిన్ లూథర్ పిలుపునిచ్చారు. గురువారం చాగల్లులో మండల పార్టీ అధ్యక్షుడు మట్టా సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, నియోజవర్గ కన్వీనర్ అరిగెల అరుణకుమారి, నాయకులు మహమ్మద్ రఫీ ఉల్లా బేగ్, చిన్నం మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనను ఆశీర్వదించండి

హోం మంత్రి తానేటి వనిత



కొవ్వూరు ఒకటో వార్డులో పథకాల గురించి వివరిస్తున్న మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో తిరిగి ఆశీర్వదించాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత కోరారు. గురువారం రాత్రి స్థానిక ఒకటో వార్డు పరిధి రాజీవ్ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వార్డు నాయకులు పిక్కి శ్రీనివాస్, యజ్జల శ్రీనివాస్, నేతల వెంకటేష్, మాసా ఆనంద్, వేము వెంకటరత్నం, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, పట్టణ పార్టీ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, నగళ్లపాటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ప్రగతికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



ఉసులుమర్రు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. గురువారం ఉసులుమర్రులో రాష్ట్ర ఖాదీ బోర్డు అండ్ విలేజ్ ఇండస్ట్రీ, డీఆర్‌డీఏ సంయుక్తంగా డ్వాక్రా మహిళలకు సమావేశం నిర్వహించాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ పచ్చళ్లు, పూతరేకులు, పేపర్ ప్లేట్స్ తయారీదారులు ఉన్నారని, వీరంతా ఉపాధికి రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ రుణం ఎంతైనా ఇస్తామని కానీ యూనిట్ తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. దీనివల్ల పది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. రుణాలు పొందేందుకు ముఖ్యంగా జీడిపిక్కల పరిశ్రమ, పచ్చళ్లు, పూతరేకులు తయారీ, గేదెలు, కోళ్ల ఫారాలు, టెంట్‌హౌస్, ఆటోమొబైల్ షాపు వంటి వాటిని ఎంచుకోవాలన్నారు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడానికే గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, డీపీఎం హేమంత్ కుమార్, ఏపీఎం నాగరాజు, మండల సమైఖ్య అధ్యక్షురాలు వీరమళ్ల దుర్గ, సర్పంచ్ భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు స్వర్ణయుగం



దేవరపల్లి సమావేశంలో మాట్లాడుతున్న పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఆదిశేషయ్య

దేవరపల్లి: ఈ ఏడాది పొగాకు పంట వేసిన రైతులకు స్వర్ణయుగమని బోర్డు రీజినల్ మేనేజర్ ఆదిశేషయ్య అన్నార్నారు. దేవరపల్లి వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వేలం కేంద్రం రైతు సంఘ అధ్యక్షుడు ఆచంట గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో ఆర్‌ఎం ఆదిశేషయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2022–23 సీజన్‌లో 187 రోజులు వేలం నిర్వహించామన్నారు. ఈ ఏడాది పొగాకు మార్కెట్ రైతులకు అనుకూలంగా ఉందన్నారు. బోర్డు అనుమతించిన మేరకు పొగాకు ఉత్పత్తి చేస్తే వచ్చే ఏడాది కూడా మార్కెట్ ఇదే విధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది కిలో గరిష్ఠ ధర రూ.286, సగటు ధర రూ. 241.62 లభించిందని చెప్పారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గురువారం నాటికి 51.83 మిలియన్ల కిలోల పొగాకు విక్రయాలు జరిగాయన్నారు. దేవరపల్లి వేలం కేంద్రంలో విక్రయాలు ముగిశాయని ఆయన చెప్పారు. వేలం కేంద్రంలో రూ.233 కోట్ల విలువ గల పొగాకు విక్రయాలు జరిగాయన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బోర్డు అధికారులు, కంపెనీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. వేలం కేంద్రం నిర్వహణాధికారి జీఎల్‌కే ప్రసాద్, రైతు సంఘం అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్, సంఘ ప్రతినిధులు నరహరిశెట్టి రాజేంద్రబాబు, యాగంటి సాయిబాబు, యాగంటి వెంకటేశ్వరరావు, కాట్రు సత్యనారాయణ పాల్గొన్నారు.

నులి పురుగులను నివారిద్దాం

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



దేవరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



వేగేశ్వరపురంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తున్న సిబ్బంది

దేవరపల్లి: ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగులను నివారించవచ్చని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంబటి సత్యనారాయణరావు జెడ్పీ హైస్కూల్లో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు డాక్టర్ వై.సుజన, టి.సూర్యకళ మాత్రలు పంపిణీ చేశారు.

నిడదవోలు: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో అన్ని హెల్త్ క్లీనిక్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగింది. స్థానిక మదర్ థెరిసా మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు హేనా, సిబ్బంది కలసి చిన్నారులచే మాత్రలు మింగించారు. డాక్టర్ హేనా మాట్లాడుతూ చిన్నారులు బయట ఆహారం తినడం, మట్టిలో ఆడటం, కలుషిత నీరు తాగడం వల్ల నులి పురుగుల బారిన పడతారన్నారు. పట్టణంలో 4,230 మంది చిన్నారులకు మాత్రలు వేయాలనే లక్ష్యం కాగా మొదటి రోజు 4,180 మంది చిన్నారులకు వేశామన్నారు. 4వ వార్డులో ఉర్దూ పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్‌సర్సన్ గంగులు వెంకటలక్ష్మి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

తాళ్లపూడి: మండలంలో మొత్తం నాలుగు వేల మందికి అల్బెండజోల్ మాత్రలు అందజేశామని అధికారులు తెలిపారు. వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎంఈఓ బాలామణి పాల్గొన్నారు.

గోపాలపురం: చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను హుకుంపేట డాక్టర్ కె.శ్రీనివాస్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రి, వైద్య సిబ్బంది ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని 36 స్కూల్స్, 56 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశామని పీహెచ్‌సీ వైద్యులు రాజనాల ప్రసాద్ తెలిపారు. సీహెచ్‌వో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నల్లజర్ల: స్థానిక ప్రాథమిక పాఠశాలలో నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని సర్పంచ్ పల్లిజ్యోతి ప్రారంభించారు. డాక్టర్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో దాదాపు 16,669 మందితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించామన్నారు.

పెరవలి: స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 94 శాతం పంపిణీ పూర్తయ్యిందని ఎంపీడీఓ దామోధరరావు తెలిపారు.

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం పీహెచ్‌సీ పరిధిలో 2400 మందికి ఆల్బెండజోల్ మాత్రలు అందించామని వైద్యాధికారి ఎ.అమరేంద్ర అన్నారు. పీహెచ్‌ఎన్ మాణిక్యం, హెల్త్ సూపర్‌వైజర్ రమణ సేవలందించారు.

కొవ్వూరు: దొమ్మేరు పీహెచ్‌సీ పరిధిలో 5,138 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామని వైద్యాధికారి ఎస్.ధర్మరాజు తెలిపారు.

నేడు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

నిడదవోలు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నాభూమి- నాదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. దీనికి ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. శిలాఫలకం ఆవిష్కరణ, అమర వీరుల కుటుంబ సభ్యులకు సత్కారం, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడతామని కమిషనర్ వివరించారు.

నేడు భూహక్కు పత్రాల పంపిణీ

కొవ్వూరు: స్థానిక లిటరరీ క్లబ్ కల్యాణ మండపంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు డివిజన్ పంచాయతీ అధికారి అమ్మాజీ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. చిడిపిలో 212 మందికి, తొగుమ్మిలో 231, చాగల్లు మండలం నెలటూరులో 195, నందిగంపాడులో 356, తాళ్లపూడి మండలం బల్లిపాడులో 80 మందికి మంత్రి చేతుల మీదుగా ప్రోపర్టీ పత్రాలు అందజేస్తారని అన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

పెరవలి: అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి ఆయంలో హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఆలయ ఈఓ రాధాకృష్ణ తెలిపారు. ప్రధాన హుండీతో పాటు ఉప ఆలయాల హుండీల ద్వారా 29 రోజులకు రూ.1.75 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. దేవదాయ ధర్మదాయ ఇన్‌స్పెక్టర్ ఎం.వరప్రసాద్, పంతం చిన్న, పులపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.